RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్   సంపుటి : 2   సంచిక : 108   గురువారం, ఫిబ్రవరి 13 2025,   పేజీలు - 4   వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

## అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు**
**రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు**
**మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్ని కల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్ప ంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవ కాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలు స్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

## సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం

**16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి**
**42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం**
**చట్టబద్దత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం**
**మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బం దికి వివరాలు అందజేయాలని సూచిం చారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం.

# ప్రారంభమైన మినీ మేడారం

## తరలివస్తున్న వేలాదిమంది భక్తులు

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా



ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండ మెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంబి ంచారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శు క్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వ హిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరా నున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు.

# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

## రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పను లకు దూరంగా ఉంటు న్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాల ను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమ యంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన



న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశా త్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయా లి. ఉచితాల ద్వారా అలా జరుగు తోం దా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మా సనం వ్యాఖ్యానించింది. కేం ద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూ లన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్ర యులకు ఆశ్ర యం కల్పిం చడంతో పాటు పలు సమస్య లను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈస దర్శ ంగా ధర్మాసనానికి తెలి పారు. దీనిపై న్యాయస్థానం స్పం ది స్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పా టు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రా న్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆ రు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

# శివరాత్రికి శైవాలయాల్లో ఏర్పాట్లు

**ఆలయ పరిసరాల్లో మద్యం అమ్మకాలపై దృష్టి**
**అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** మహా శివరాత్రి పర్వదినం నేపథ్యంలో అన్ని శైవక్షే త్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికా రులను ఆదేశించారు. శైవాలయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేప థ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆలయాల దగ్గర ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలి.

# ఆందోళన బాటలో ఆటో డ్రైవర్లు

**ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్**




**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హా మీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. తెలం గాణ ఆటో డ్రైవర్స్ ఐకాస ఆందోళనకు సిద్ధమ వుతోంది. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిర సనల కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజ కీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పా టు చేస్తామని ఐకాస కన్వీనర్ వెంకటేశం తెలి పారు. ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

## ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుం డటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువ గా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచి స్తున్నారు. అయితే తెల ంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్ర మత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కో దాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి



రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముం దస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుం టు న్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతిం చాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తు ందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలం గాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు.

# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

## మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయి ల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశాన వాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరు లైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు.



ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

# బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

## బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే

**మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు**




**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరు కోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలం గాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాప రాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు.

# నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

## తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు

**ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి**
**రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా




అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబ డుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది.

# వైన్స్ పక్కనా వ్యక్తి మృతి

### వైన్స్ ను తనిఖీచేసిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు





**మనప్రజాప్రతినిధి//చేగుంట:** మెదక్ జిల్లా మసాయిపేట్ పట్టణ కేంద్రం గల ప్రకృతి వైన్స్ పక్కన కొల్చారం గ్రామానికి చెందిన శంకర్ (32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు, శంకర్ గత రెండు సంవత్సరాల నుండి చిన్న శంకరంపేట్ మండల్ ధరిపల్లి గ్రామం లో కూలి పని చేసుకుంటూ జీవించేవాడు అని స్థానికులు తెలియపరిచారు,
విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి, రామయంపేట్ ఎక్సైజ్ శాఖ వారికీ సమాచారం ఇవ్వగా నేడు ప్రకృతి వైన్స్ లో తనిఖీలు నిర్వహించారు,

# సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎంను స్థానిక ఎన్నికల్లో గెలిపించండి

### సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపు



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.చేర్యాల లోని స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశం లో మల్లారెడ్డి మాట్లాడుతూ పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ప్రజకు త్రాగు,సాగు నీరు అందించాలని,ఉపాధి హామీ కూలీల సమస్యలపై,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గిట్టుబాటు ధరలు కల్పించాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవక తవకలు,అవినీతి పై,బీడి కార్మికులు, హమాలీ,భవన నిర్మాణ కార్మికుల సమస్యల పై స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని పోరాడే గొంతు కులం కనిపించడం ద్వారా సమస్యలు వెలుగులోకి వస్తాయని పోరాడి పరిష్కారం చేస్తారని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండకింది అరుణ్ కుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవఖానకు ఫర్నిచర్ అందజేసిన సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి





**మనప్రజాప్రతినిధి//చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ని పల్లె దవఖాన కు ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి 4 కుర్చీలు, ఫ్యాన్ అందజేశారు. పల్లె దవఖాన కు వచ్చిన వారికి ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇట్టి విషయం పై కాలనీ వాసులు కోరగా, కోరిన వెంటనే నాలుగు కుర్చీలు ఫ్యాను అందజేసినందుకు అయిత పరంజ్యోతికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు కాలనీ వాసులు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, కాలనీవాసులు గడ్డమీద రఘుపతి, పులబోయిన రఘు, లక్ష్మణ్, శివకుమార్, కృష్ణ, మల్లమ్మ, అంగన్వాడి టీచర్ సుగుణ, ఆశ వర్కర్లు, పల్లె దావఖాన సిబ్బంది,కాలనీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# చేర్యాల ప్రాంత రైతాంగాన్ని రోడ్డెక్కే పరిస్థితి కల్పించకండి


### చేర్యాల ప్రాంత రైతాంగానికి తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలి
### నీటిపారుదల శాఖ అధికారులకు జేపీసీ విజ్ఞప్తి// జేపీసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్



**మనప్రజాప్రతి నిధి//చేర్యాల :** చేర్యాల ప్రాంత ప్రజల కోసమే నిర్మించబడిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని, ఈ ప్రాంత చెరువుల కుంటలు నింపాలని జేపీసీ చైర్మన్ డా. రామగళ్ల పరమేశ్వర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల పట్టణంలో జాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత రైతుల అభివృద్ధి సంక్షేమం కోసమే నిర్మించబడిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలకే ఉపయోగించాలి తప్ప ఈ ప్రాంత రైతుల పొలాలను ఎండబెట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తే జేపీసీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. భూగర్భ జలాలు అడుగంటి పోయి పొలాలు ఎండి పోతున్నాయని వెంటనే నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులను ఏకం చేసి ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె బీరయ్య, అందె అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:** సత్తుపల్లి : స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కిష్టారం ఓసి లో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కోరుతూ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ కు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ బుధవారం వినతిపత్రం అందించారు. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ కిష్టారం ఓసికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం 51 రోజుల ముందుగానే సాధించినందుకు ఉద్యోగులకు ఐఎన్టీయూసీ యూనియన్ తరపున అభినందనలు తెలియజేశారు. కిష్టారం ఓసిలో కంపెనీ మిషనరీ ప్రవేశపెట్టాలని , ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, కన్వీన్స్ వెహికల్స్ ఏర్పాటు చేయాలని, యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ ఇవ్వాలని , నాణ్యమైన షూస్ , వర్కు కోట్లు , రేడియం జాకెట్స్ , వాటర్ బాటిల్స్ ఇప్పించాలని మరియు డి.ఎల్.ఆర్ ఉద్యోగులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కిష్టారం ఓసి మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సందీప్, ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు అశ్వక్, దొంతిమళ్ల శ్రీనివాస్ , గడల రాజశేఖర్ , అఫ్రోజ్ , నజీర్, బొక్క శీను , యాకూబ్ , రామ్ సాగర్ , రాజశేఖర్ , శుక్రు , గుడిపల్లి శ్రీనివాస్ , బాజీ , హమీద్ , మేడిపల్లి శ్రీనివాస్ , అన్వర్ ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



**మనప్రజాప్రతినిధి//చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో వెలిసిన టువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయా నికి విచ్చేసి అమ్మవారిని దర్శించు కుని, అమ్మవారి ఆశీస్సులు తీసు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకు రాలు కత్తి కార్తీక గౌడ్, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రామ గౌడ్ ,శాలువా, పూలదండతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు రామ గౌడ్ , బాలేశం గౌడ్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, అనిల్ గౌడ్, వెంకటరెడ్డి, రాజు, స్వామి, కామోజీ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిది ఓ వరం




**మనప్రజాప్రతినిధి// అక్బర్ పేట్ భూంపల్లి మండల్ :** అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన మల్యాల రాజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60.000/- వేల రూపాయల చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిఆదేశాల మేరకు బుధవారం రోజున అక్బర్ పేట భుంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బారిన పడిన పేదలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిది ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రు ల్లో వైద్య సేవలను పొందిన వారికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఆదుకునే లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు సియం సహాయ నిది ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్.కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మర శ్రీధర్, బాల్తే వెంకటేశం పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత



**మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి :** తేదీ 12 2 2025 బుధవారం రోజున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కార్యదర్శి లయన్ కృష్ణమాచారి గారి 75వ జన్మదినం సందర్భంగా మల్లేశ్వరి థియేటర్ పక్కన ఆదర్శనగర్ నాలుగవ వార్డు నందు నిరుపేద కుటుంబం సుజాతకు 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేయడం జరిగినది వారికి ఇల్లు లేక మామూలుగా డేరా వేసుకుని జీవితం గడుపుతున్నారు కాబట్టి వారికి పరిసర ప్రాంతంలోని ప్రజలు ఎవరైనా సహాయం అందించాలని కోరుకుంటు మీ మాజీ లైన్ అధ్యక్షుడు రామచంద్రన్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్ కార్యదర్శి గణేష్ ట్రెజరర్ డాక్టర్ రమేష్ గారు మరియు డాక్టర్ సుందర్ డాక్టర్ గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు



**మనప్రజాప్రతినిధి//నేరేడు చర్ల :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని మా వాటా మాకు ఇవ్వాల్సింది అని రిమాండ్ చేశారు లక్ష డప్పులు వేల గొంతులు తో జరుగు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో లక్ష డప్పులు వేల గొంతుల సన్నాక సాంస్కృతిక సభ సమావేశం ఏర్పాటు చేసి దండోరా ఉద్యమ చరిత్ర వివరించి ప్రతి ఒక్కరూ డప్పుతో సిద్ధపడి డాక్టర్ అయినా యాక్టర్ అయినా టీచర్ అయినా సంకలో డప్పు తీసుకొని తరలి రావాలి. నేరేడుచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. అనంతరం గ్రామ మాదిగ ఉద్యోగ సంఘాలు పెద్దల సహకారాలతో లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక సభ సిద్ధం చేయడం జరిగింది. ముఖ్య అతిథులు కళాకారుల బృందం సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కోట వీరస్వామి మాదిగ ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ నేరేడుచర్ల మండల అధ్యక్షులు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎడవల్లి నరేష్ మాదిగ వనదాసు సునీల్ మాదిగ మండల పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊట్కూరి సైదులు ఒగ్గు సైదులు వై నాగరాజు పి ఎర్రబాబు కొత్త పెళ్లి ఏసు సిద్ధపంగా సైదులు ఏ శీను సోమయ్య కందుల రవి మట్టయ్య శీను నరేష్ గోపి వీరేందర్ చింటూ వెంకటకృష్ణ రాములు భాను నాగరాజు రాహుల్ పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కళాశాల లో బోటనీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు




**మనప్రజాప్రతినిధి//శాతవాహన యూనివర్సిటీ:**శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కళాశాల బోటనీ విభాగ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు అంగ రంగ వైభవంగా అలరించాయని శాతవాహన యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా జయంతి గారు తెలిపారు. ఈ కార్యకరం లో విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఉపన్యాసాలు అలరించాయి. ఈ కార్యకరం లో బోటనీ విభాగ అధిపతి డా కిరణ్, అధ్యాపకులు డా నరసింహ మూర్తి, మహేష్ , జహేర లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్టు




**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) :** ఇటీవల తెలంగాణ జరిగిన కుల గనలలో మున్నూరు కాపుల జనాభాను తక్కువ చేసి చూపించధాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రక్రియలో భాగంగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన జిల్లా మున్నూ రు కాపు నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు బాల వెంకటేశ్వర్లు కాలం నాగయ్య అంబటి నాగేశ్వరరావు వెన్నం సురేష్ లను ముందస్తు అరెస్టు చేసి తెల్లవారుజాము నుంచి పోలీస్ స్టేషన్లో ఉంచినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులు మాకు ఏమీ కొత్త కాదని, అరెస్టులతో ఉద్యమాలను అడగదొక్కాలని చూస్తే మరింత లేస్తాయని జనాభా లెక్కల ప్రక్రియను ప్రజల ముందు ఉంచాలని సిఎస్ శాంతకుమారికి కుల గణన లెక్క ఇవ్వడం సరికాదని తక్షణమే బయటపెట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు.

## అర్చకులు సిఎస్ రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం



**హైదరాబాద్ : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :** రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై మతం ముసుగులో కొందరు దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు అన్నారు బుధవారం నాడు వారు ఆత్మకూరు ఎస్ మండలంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొందరు అర్చకులు,ఫాస్టర్స్ పై అనేక మతోన్మాద దాడులు చేస్తున్నారని,ఇది మన దేశ సంస్కృతి కాదన్నారు.మత గురువులు అంతే ఆధ్యాత్మిక బోధనలు అందించే వారని,దేశ క్షేమం,ప్రజల సంక్షేమం కోరుకునే వారు ఆయా మత గురువులన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ,సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అన్నారు.రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి సంస్థకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు.వీరు యువతను తప్పుడు మార్గంలో నడిపిస్తూ సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దాడులు హిందూ,ముస్లిం,క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై,వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖ%శీ%డిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్త కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు.రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని,వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉండాలని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలనివారు కోరారు

## రేషన్ బియ్యాం అక్రమ కొనుగోలు చేస్తున్న మహిళ

### మహిళపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు




**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేది, 12 ,ఫిబ్రవరి :** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామాని కి చెందిన గంట సమ్మవ్వ భర్త, కొమురయ్య,(27) గంగిరెద్దుల కులం అను ఆమె తన భర్త కొమురయ్య ఆదేశాల మేరకు ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమం గా ఇల్లంతకుంట మండలం రహీమ్ ఖాన్ పెట్ గ్రామంలోని ప్రజల నుండి కొనుగోలు చేస్తుండగా ఇల్లంతకుంట పోలీసు వారు ఆమెను పట్టుకొని ఆమె నుంచి 1.5 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపరచుకొని వారిద్దరిపై మీద కేసు చేసి మహిళను రిమాండ్ చెయ్యడం జరిగిందనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా ఎవ్వరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినట్లుయితే కేసు చెయ్యడం జరుగుతుంది. అంతేగాక ఎవరైనా ఇలా చేస్తున్నట్లుయితే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

# సింగరేణి కాలుష్యం నుండి కిష్టారం ప్రజల ప్రాణాలను కాపాడండి:జాజిరి శ్రీనివాస్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 12 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం బంకరు బాధితుల రిలే దీక్ష కు బుధవారం సీపీ ఎం పార్టీ ఆధ్వర్యంలో దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీ భావం తెలిపి వారి పోరాటానికి మద్దతు తెలియచేస్తు ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మరియు ప్రభు త్వాలు వేల కోట్ల రూపాయలు లాభాలు పొందుతూ, సింగరేణి సంస్థకు భూములు ఇచ్చిన పేదలు ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. కిష్టారం గ్రామంలో అంబేద్కర్ నగర్, బీసీ కాలనీకీ చెందిన దళిత, ఇతర పేదలు బంకరు వలన ఆరోగ్యం, ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు. బంకరు బాధితులు ఆందోళన చేస్తున్నప్పుడల్లా సింగరేణి అధికారులు,రాజకీయ నాయకులు వారి వద్దకు వెళ్లి హామీలు ఇస్తున్నారే తప్ప సమస్య ను పరిష్కరించలేకపోతున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం, సింగరేణి అధికారులు స్పందించి వెంటనే బంకర్ ను వేరే చోటకు మార్చాలని, లేనియెడల బాధితుల పక్షాన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరావు, సీఐటీయూ నాయకులు మల్లూరి చంద్రశేఖర్, స్థానక పోరాటకమిటీ సభ్యులు నాగేశ్వరావు, ప్రభాకర్, రాజు, నాగరత్నం, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్





**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,12 ,ఫిబ్రవరి :** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని సార్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారు పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ గారు కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవ లు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాల ని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలం గా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ గారు అభినదించారు.ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మనప్రజా ప్రతినిధి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన పవన్ సాయి హాస్పటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్




**మనప్రజాప్రతినిధి//ఎల్బీనగర్ నియోజకవర్గం :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు ప్రజా ప్రతినిధి దినపత్రిక 2025 క్యాలెండర్ ను తన హాస్పటల్ చాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ జర్నలిస్టులు వారధిగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, బట్ట శ్రీను మాదిగ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడా అరుణ్ కుమార్, కారుపార్తీ నాగర్జున, ప్రజా ప్రతినిధి న్యూస్ రిపోర్టర్ కారుపాటి అంబేద్కర్, మాదిగ ,మాచర్ల ప్రతాప్ మాదిగ, దుపెల్లి శ్రీకాంత్ మాదిగ,కత్తుల సందీప్, బాలంల నరేందర్, బలంల మహేందర్, పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

**తలకోన బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**శీ తలకోన సిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులతో తలకోనలో సమీక్ష సమావేశం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**





**మనప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా :** బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి అధికారులు ,ఆలయ కమిటీ సభ్యులు కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కోనేరు పై ఆలయ అధికారులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఈనెల 23 వ తేది ఆదివారం నుండి 27 వ తేదీ గురువారం వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే తలకోనకు వచ్చేటటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, ఆలయ కమిటీ సభ్యుల ను కోరిన ఎమ్మెల్యే రద్దీని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని... అదే విధంగా భక్తులకు భోజనం ,త్రాగునీరు వసతులను అధికారులు సమ న్వయంతో సమకూర్చాలని ఆదేశించిన ఎమ్మెల్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను, నాయకులను కోరిన ఎమ్మెల్యే అనంతరం శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే , ఆలయ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి స్థలాన్ని అధికారంతో కలిసి పరిశీలించారు.

# ప్రారంభోత్సవానికి ముస్తాబైన సత్తుపల్లి 100 పడకల ధర్మాసుపత్రి






**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 12 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసి ప్రారంభించి నటువంటి సత్తుపల్లి 100 పడకల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నూతన భవన నిర్మాణం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసుకుని అన్ని హంగులు ,ఆర్భాటాలు పూర్తిచేసుకుని రోగులకు సకల ఆధునిక సౌకర్యాలతో ప్రారంభోత్సవానికి ప్రజల కోసం ముస్తాబై సిద్ధంగా ఉంది.పంచాయితీ ఎన్నికల కంటే ముందే ప్రారంభిస్తారా? లేక ఎన్నికల అనంతరం ప్రారంభో త్సవం ఉంటుందా? లేక ఎన్నికల కోడ్ ఏమైనా అడ్డంకిగా మారిందా అనేది తెలియాల్సి ఉంది.ఏదేమైనా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు హయాం లో నిర్మించిన పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం స్లాబు పెచ్చులు ఊడి, గోడలు పగిలిపోయి వర్షా కాలంలో అక్కడక్కడా కురుస్తుంది కనుక ఆసుపత్రికి వచ్చే ప్రజలకు , పేషెంట్ వార్డులో రోగులకు స్లాబులు మీద పడతాయేమో, గోడలు మీద పడతాయేమో అని ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,పాత ఆసుపత్రి భవనం అసౌకర్యం గా ఉండడం వల్ల ఈ నూతన ఆసుపత్రి భవనం ఎంత తొందరగా ప్రారంభం చేస్తే అంత మంచిది అని సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం సాధ్యమైనంత తొందరగా ప్రారంభం చేసి సత్తుపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజల కు అందుబాటు లోకి తెచ్చి ఆసుపత్రి లో సరిపడా సిబ్బంది ని నియమించి,సకల సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్యం అందించాలని ఇప్పటికే జాప్యం జరిగింది అని ప్రతిపక్ష పార్టీల నేతలు కోరుతున్నారు.ఈ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభోత్సవం కోసం స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వంతో చర్చించి సత్తుపల్లి ప్రజల కోసం అందుబాటులోకి తీసుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతుకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్ అందజేత

**హెరిటేజ్ డైరీలో పాల ఉత్పత్తి దారులందరికీ ఉచిత ప్రమాద బీమా సౌకర్యం**
**రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బీమా**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** దుద్దెడ గ్రామానికి చెందినపాడి రైతు దెయ్యాల మల్లేశం భార్య సుమలత కు బుధవారం రోజు స్వయంభు దేవాలయ ప్రాంగణంలో రెండు లక్షల బీమా అందజేత,గత సంవత్సరం అక్టోబర్ 15న దయ్యాల మల్లేశం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే, హెరిటేజ్ డైరీలో పాల ఉత్పత్తి దారులందరికీ ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కలిగి ఉన్నందున పాడి రైతులకు అవగహన కలిపిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ భీమా చెక్ మృతుని కుటుంబానికి అందించామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, రీజనల్ హెడ్ వరప్రసాద్, సిద్దిపేట బిఎంసి మేనేజర్ శ్రీకర్ రెడ్డి, సూపర్ వైజర్ పరమేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథులు ఆలయ చైర్మన్ మంచాల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, బాలాజీ, దుద్దెడ పాలకేంద్రం ఏజెంట్ వునుగురి సురేష్ పాల్గొన్నారు.

## అనంతగిరి అడవిలో చిరుత పులి – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వికారాబాద్ జిల్లా డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 12 :** అనంతగిరి అడవుల్లో చిరుతపులి సంతరిస్తూ సంచరిస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సూచించారు అడవిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లకూడదని పేర్కొన్నారు.అనంతగిరికి వెళ్లే రోడ్డులో అధికారులు బ్యానర్లను ఏర్పాటు చేశారు. చిరుత పులి ఒక్క జాగాలోనే ఉండదు అది తిరుగుతూ ఉంటది ఎవరికైనా కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గతంలో కూడా వికారాబాద్ అనంతగిరి మరియు పరిగి కులక్చర్ల యలాల్ మండలాలలో కూడా చిరుత పులి సంచరించింది.

## రవాణాలో అవస్థలు లేకుండా చేయడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

**బిజినపల్లి జనవరి 12:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో షెడ్యూల్ తెగల తండాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊడుగుల కుంట తాండ నుంచి మంగనూర్ వరకు షెడ్యూల్ తెగల ఎస్ఎఫ్ నిధులు రూ. 3.73 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి ఆవాసా నికి బీటీ రోడ్డు వేసి రవాణా అవస్థలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజక వర్గ పరిధిలోని ప్రతి ఆవాసానికి బీటీ రోడ్డు, అంతర్గతంగా సీసీ రోడ్లు వేయడంతో పాటు మౌళిక వసతుల కల్పన చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాటు పడుతున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోని ప్రజలకు అవసరమైన ప్రతి పనిని చేసేందుకు ప్రణాళిక రూపొందించుకొని ముందుకు పోతున్నామని అన్నారు. స్వంత జిల్లా నాగర్ కర్నూల్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు సీఎం రేవంత్ రెడ్డి కేటాయిస్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతి ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, తిరుపతయ్య, కాట్రావత్ చందులాల్, పాండు నాయక్, హరీశ్వర్ రెడ్డి, చంద్రగౌడ్, మాన్యనాయక్, రాంచందర్, మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, లపీరు, నగేష్, కత్తె ఈశ్వర్, వాల్యానాయక్, గోవింద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పూల్యానాయక్, కృష్ణానాయక్, వెంకటస్వామి, సైదులు, లక్ష్మయ్య గౌడ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## మార్కండేయ లిప్ట్ కాలువ పనులు ప్రారంభం

**బిజినపల్లి జనవరి 12:** కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన మార్కండేయ లిఫ్ట్ కాలువల పనులకు బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, హరీష్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మండలంలోని గంగారం, శాయిన్ పల్లి, వసురాంతాండ, కీమ్యాతాండల శివారులోని మార్కండేయ లిప్ట్ కాలువల ద్వారా ఎర్రకుంట, ఊరచెర వులను నింపేందుకు కాలువ పనులు మొదలు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు పనులు ప్రారంభించినట్లు. కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతోనే ఎమ్మెల్యే అహర్నిషలు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట స్వామి. ప్రేమ్ లాల్ నాయక్, శివ, రాము, సైదులు, జంత్రునాయక్ తదితరులు ఉన్నారు.

## ఎలక్ట్రిసిటీ 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ

**బిజినపల్లి జనవరి 12:** బిజినపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యుత్ కార్యాలయం ముందు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (%ఙజుజు%) 1104 స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బిజినపల్లి సెక్షన్ ఆఫీస్ ముందు యూనియన్ నాయకులు కార్మికులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి రాకేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ శ్రీకాంత్, యూనియన్ నాయకులు మంగి విల్సన్, కొంకలి లోకేష్, బిసం శ్రీనివాసులు, నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఇన్రాఫ ఆధ్వర్యంలో సాలిడార్ తెలంగాణ బధిర విద్యార్థులకు అన్నదానం

**కొండమల్లేపల్లి.** యాదాద్రి ఇన్రఫ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సమీపంలో జోగ్య తండా వద్ద వున్న సాలిడర్ బదిరుల పాఠశాలలో యాదాద్రి ఇన్రాఫ మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీం అధ్య క్షులు జక్కా విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో బుధవా రం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న 80 మంది విద్యార్థు లకు రెండు పూటలా భోజన వసతి కల్పించారు.అ నంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మిరాకిల్స్ టీం ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి మా కంపెనీ తరఫున ప్రతినెల రెండు విడత లు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.విద్యార్థులకు అవసరమయ్యే నోట్ పు స్తకాలు,దుప్పట్లు,యూనిఫాంలు కూడా అందజేస్తా మన్నారు.

## మారేపల్లి లో శ్రీ అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక న్యూస్ రిపోర్టర్ హాలియా ఫిబ్రవరి 12:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలం మారేపల్లి గ్రామంలో వెలిసినటువంటి స్వయంభు శ్రీశ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి కమనీయ కళ్యాణం తేదీ 13 గురు వారం ఉదయం ఐదు గంటలకు స్వామివారి కళ్యాణం జన సంద్రోహం మధ్య నిర్వహించాలని ఆలయ అర్చకులు మరియు ఉత్సవ కమిటీ నిర్ణయించారు ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు ఈ కమనీయ కళ్యాణానికి గ్రామ నలు మూలల నుండి మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గము నలుమూల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామి వారి తిరు కళ్యాణాన్ని వీక్షించాలని ఉత్సవ కమిటీ నిర్ణయించింది కళ్యాణం రోజున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారని ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క భక్తులు వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించవలసిందిగా స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి కార్యక్రమంలో మారేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కే సైదాం అనుముల వినయ్ ఉత్సవ కమిటీ సభ్యులు మెండే ఏడుకొండలు గడిద శ్రీను గండికోట సతీష్ గండు యాదయ్య మహంకాళి లింగస్వామి అనుముల యాదయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుపతిలో అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు..

**ముగ్గరు అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్**
**25 లక్షల రూపాయల విలువైన బంగారు 6 లక్షల విలువ స్వాధీనం**
**ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లపై రక్కీ చేసి దొంగతనం నేరాలను అదుపుచేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తిరుపతి జిల్లా ఎస్పీ.**







**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా నేర విభాగం :** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపిఎస్ బుధవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 18తేదీ ఉదయం 04.20 గంటల సమయంలో డోర్ నెంబర్ .1-54, తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం వద్ద ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో రాత్రి వేళ ముందుగా వేసుకున్న పథకంలో బాగముగా ఇంటిలోకి వెళ్ళి బీరువా, ఆలమర లలో ఉన్న బంగారు నగలు, డబ్బులు దొంగిలించుకుని దొంగలు అక్కడి నుండి పారిపోయినారని తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిదిలో గల డోర్ నెంబర్ .1-54, తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం నందు కాపురం ఉంటున్న ఎస్.వి.రవి(66), వరదాచారి అనునతను ఫిర్యాదు చేయగా,తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నంబర్ .19/2025 యు /ఎస్ 331 (4), 305(ఏ బి న్ ఎస్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విద్యా శాఖ మంత్రిని నియమించాలి





**ఖమ్మం మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 12 :** ఖమ్మం మన ప్రజాప్రతినిధి న్యూస్ పి.డి.ఎస్ .యు నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాటలు చెప్పి కాలం గడిపేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని,రాబోయే బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని,ఖమ్మం జిల్లాకి ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో ఉన్న జేఎన్టీయూ నిర్మాణాన్ని పూర్తి చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనల మీద ప్రభుత్వ ప్రత్యేక దృష్టి చేపట్టాలని, ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు విద్యారంగ సమస్యల పైన తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని..పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు నిర్వహించిన ప్రెస్ మీట్ లో వెంకటేష్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా నాయకులు వినయ్, పృథ్వి, యశ్వంత్, సాధిక్, నసీర్, అశోక్, వెంకటేష్, శ్రీ నాథ్ ఉన్నారు.

# హైదరాబాద్‌లో హై టెన్షన్..

## అసలు కారణమిదే



**హైదరాబాద్:** టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు (బుధవారం) తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది. అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు.ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు.నిందితులను పట్టుకుని శిక్షిస్తాం: హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ ఏమన్నారంటే..ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతవరకు సమన్వయం పాటించాలని ప్రజలను కోరారు.

## చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం..




**హైదరాబాద్:** చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ సరిహద్దుల్లోని తుమ్మారు చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో కొందరు తమ భూమి ఉందని మట్టితో చెరువును పూడ్చారు. అలా పూడ్చిన స్థలంలో కొన్ని షెడ్లు నిర్మించి, వాటిని కిరాయికి కూడా ఇచ్చారు. దీనిపై మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు.దీనికితోడు స్థానికంగా ఉన్న కొంతమంది చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం చెరువులో మట్టి నింపుతున్న టిప్పర్‌ను ఆర్‌డీఎఫ్, నీటిపారుదల, హైడ్రా అధికారులు పట్టుకొని పేట్‌బషీరాబద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు మట్టిని నింపుతున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు తుమ్మారు

## సిటీలోకి వచ్చేది లేదు..

### ప్యాసింజర్లకు ప్రైవేట్ ట్రావెల్స్ షాక్

**హైదరాబాద్:** నగరంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఆర్టీయే అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో వనస్థలిపురం వద్ద బస్సులను ప్రైవేట్ ట్రావెల్స్ నిలిపివేశారు. ఆర్టీఏ దాడులు పూర్తి అయ్యే వరకు నగరంలోకి బస్సులు తీసుకువెళ్లేది లేదని డ్రైవర్లు చెబుతున్నారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ కాల్ సెంటర్లకు ఫోన్ చేస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారంటూ ప్రయాణీకులు వాపోయారు. గత 20 రోజుల నుంచి ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తెలంగాణ ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీయే అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు దాడులకు భయపడి వనస్థలిపురం వద్దే బస్సులను నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు దాదాపు 4, 5 గంటలు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీవో అధికారులు సోదాలు పూర్తి అయ్యే వరకు సిటీలోకి బస్సును తీసుకువెళ్లమని ఆరంజ్ ట్రావెల్స్‌కు చెందిన డ్రైవర్ బస్సును వనస్థలిపురం వద్ద నిలిపివేశాడు. దీంతో ప్రయాణీకులు ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన

